www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 12 అక్టోబర్ 2023

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

నేడు జిల్లాకు కేంద్ర బృందం రాక

ప్రజాశక్తి-అమలాపురం

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఒక జిల్లా ఒక ఉత్పత్తి ప్రోత్సాహకంలో భాగంగా కేంద్ర బందం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆధ్వర్యంలో గురువారం క్షేత్ర స్థాయి పర్యటన చేయనుంది, జిల్లాకు కేంద్ర ప్రభుత్వం ఒడిఒపి ప్రోత్సాహం అందించే కార్యక్రమంలో కొబ్బరి కొబ్బరి ఉత్పాదకాలను ప్రతిపాదించింది. ఈ నేపథ్యంలో ముమ్మిడివరంలో గల వర్షిణ్ కోకోనట్ ఆయిల్ యూనిట్‌ను, పేరూరులో గల స్వయం సహాయక సంఘాలతో ఏర్పాటు చేసినటువంటి క్యాయర్ రోప్ ఇండస్ట్రీ, పాశర్లపూడిలో గల క్యాయర్ బొమ్మల దుకాణం, క్యాయర్ మాట్, చీపుర్లు, కోప్రా, చార్కోల్ యూనిట్లను ఇన్వెస్ట్ ఇండియా టీమ్ ప్రతినిధి హరి ప్రీత్ సింగ్ నేతృత్వంలో సందర్శించనున్నారు. కార్యక్రమంలో ఉద్యాన శాఖ, జిల్లా పరిశ్రమల శాఖ, డిఆర్‌డిఎ, కెవిఐబి మరియు హ్యాండ్లూం జిల్లా అధికారులు పాల్గొననున్నారు

కౌలు చట్టం సవరణ కోసం పోరాటం

ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి

రాష్ట్ర సదస్సులో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

సదస్సులో మాట్లాడుతున్న వి.శ్రీనివాసరావు

సదస్సులో మాట్లాడుతున్న కిరణ్‌కుమార్, ఎంఎల్‌సి ఐవి, కారెం వెంకటేశ్వరరావు

సదస్సుకు హాజరైన రైతులు, కౌలు రైతులు, ప్రజాసంఘాల నాయకులు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి, అమలాపురం

కౌలు రైతులకు మేలు కలిగేలా చట్ట సవరణ చేయాలని, దీని కోసం పోరాటానికి సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. బుధవారం అమలాపురంలోని ఎస్‌డిఎం భవనంలో సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు అధ్యక్షతన కౌలు రైతుల రాష్ట్ర స్థాయి సదస్సు జరిగింది. ఈ సదస్సులో శ్రీనివాసరావు ముఖ్యవక్తగా హాజరై మాట్లాడారు. కౌలు రైతు చట్టంలో భూ యజమాని సంతకం నిబంధన తొలగించి తక్షణమే కౌలుదారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పూర్తిస్థాయిలో పంట రుణాలు అందివ్వాలని, దేవాదాయ భూములు రైతులకూ కార్డులు, రుణాలు ఇవ్వాలని, భూమిలేని ఓసి కౌలు రైతులకు కూడా రైతు భరోసా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన తర్వాత వ్యవసాయరంగం పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. అప్పులతో రైతుల ఆత్మహత్యలు పెరిగిపోయాయన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా కౌలు రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. తీవ్ర సంక్షోభంలో ఉన్న కౌలు వ్యవసాయాన్ని ఆదుకోవాలంటే తక్షణమే వారికి కనీస గుర్తింపు ఇవ్వాల్సి ఉందన్నారు. ఈ విషయంలో వైసిపి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల రీత్యా కౌలు రైతులను ఆదుకోవడానికి చట్ట సవరణ చేయాలని డిమాండ్ చేశారు. యజమాని సంతకం తప్పనిసరిగా ఉండాలనే నిబంధనతో గుర్తింపు కార్డులు అందడం లేదన్నారు. గతంలో మాదిరిగా అందరికి కార్డులు ఇవ్వాలని కోరారు. కౌలు రైతుల హక్కుల పరిరక్షణ గుర్తింపు కోసం పనిచేయకపోతే జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపిస్తామని హెచ్చరించారు. కౌలు రైతుల పోరాటాలకు సిపిఎం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. మోడీ ప్రభుత్వం కుల రాజకీయాలు చేస్తూ కుల గణన చేయడానికి ఎందుకు వెనకడుగు వేస్తుందో చెప్పాలన్నారు. మణిపూర్‌లో కుల, మత స్వేచ్ఛను హరిస్తోందన్నారు. రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ మనువాదశాస్త్రాన్ని అమలు చేస్తున్న మోడీ సర్కార్‌ను ఇంటికి సాగనంపాలన్నారు. విభజన హామీలను అమలు చేయకుండా, రాజధానికి నిధులు కేటాయించకుండా అన్యాయం చేస్తున్న మోడీ సర్కార్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రశ్నించకపోవడం దారుణమన్నారు. రైతు స్వరాజ్య వేదిక జాతీయ నాయకులు విస్సా కిరణ్ కుమార్ మాట్లాడుతూ కోనసీమ ప్రాంతంలో కౌలు రైతులు ఎక్కువగా ఉన్నారన్నారు. గతంలో కౌలు రైతుల సమస్యలపై క్షేత్రస్థాయిలో సర్వేలు చేయగా అనేక అంశాలు ముందుకు వచ్చాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 4,200 మంది రైతులను సర్వే చేయగా 366 మందికి (8.8 శాతం) మాత్రమే గుర్తింపు కార్డులు అందాయన్నారు. 3 శాతం మందికి మాత్రమే రైతు భరోసా అందుతుందన్నారు. ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించి వాస్తవ సాగుదారులకు లబ్ధి చేకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తమ హక్కుల కోసం పోరాడాల్సిన అవసరం ఉందని కౌలు రైతులకు సూచించారు. రాబోయే ఎన్నికల్లో ఓట్లు కోసం వచ్చే నాయకులను కౌలు రైతుల సమస్యలపై నిలదీయాలని పిలుపునిచ్చారు. పిడిఎఫ్ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కౌలు రైతుల సమస్యలపై పిడిఎఫ్ ఎంఎల్‌సిలు శాసనమండలిలో చర్చించామన్నారు. సిసిఆర్ కార్డులు ఇవ్వాలంటే భూ యజమాని సంతకం నిబంధన ఎందుకు పెట్టారో చెప్పాలన్నారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయన్నారు. కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సాగునీరు సక్రమంగా అందడం లేదన్నారు. డ్రెయిన్లు, స్లూయిజ్‌లు మూసుకుపోయాయన్నారు. అక్రమ ఆక్వా చెరువులతో పంటలు నాశనమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణం స్పందించి రైతులు, కౌలు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సులో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అంద్ర మాల్యాద్రి, కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు, రాష్ట్ర నాయకులు మిరియం వెంకటేశ్వర్లు, శ్రామిక మహిళా నాయకులు కె.కృష్ణవేణి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎన్.బలరాం, టి.నాగవరలక్ష్మి, జి.దుర్గాప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కుడిపూడి రాఘవమ్మ, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.రామచంద్రరావు, జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, రైతు స్వరాజ్య వేదిక నాయకులు జి.బాబు పశ్చిమగోదావరి జిల్లా కౌలు రైతు సంఘం నాయకులు ఎం.రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఇవీ ప్రత్యామ్నాయాలు...

కౌలు రైతుల సమస్యల పరిష్కారానికి సదస్సు కొన్ని ప్రత్యామ్నాయాలు చేసింది. వీటిని ఎపి కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం. హరిబాబు ప్రవేశపెట్టారు. దీన్ని సదస్సు ఏకగ్రీవంగా ఆమోదించింది.

- భూ యజమాని సంతకం తొలగించి గ్రామసభల ద్వారా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి.
- కౌలు రైతులందరికీ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు, పంట నష్టపరిహారాలు, పంటలబీమా ఇవ్వాలి.
- దేవాలయ భూములు సాగు చేస్తున్న కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు, రుణాలు ఇవ్వాలి.
- భూమిలేని ప్రతి కౌలు రైతుకి రైతు భరోసా ఇవ్వాలి.
- కేంద్ర ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించాలి. కేంద్ర ప్రభుత్వ పథకాలన్నీ కౌలు రైతులకు వర్తింపచేయాలి.
- కౌలు రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి.
- కేరళ తరహాలో పంట రుణాలు మాఫీ చేయాలి
- కేరళ తరహాలో అన్ని పంటలకు మద్దతు ధరలను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి కొనుగోలు చేయాలి.
- కౌలు రైతుల పేరుతోనే ఈ క్రాపింగ్ చేయాలి.
- వ్యవసాయ అనుబంధ శాఖల్లో ఖాళీగా పోస్టులను భర్తీ చేయాలి.
- ప్రాజెక్టులు, కాలువలు, పథకాలకు మెయింటెనెన్స్ నిధులు ఇవ్వాలి.
- ప్రతి మూడు నెలలకు ఒకసారి వ్యవసాయ, రెవెన్యూ, బ్యాంకర్లు, జలవనరుల శాఖలు రైతుల్లో కౌలు రైతు సంఘాలతో ఉమ్మడి జె సమావేశాలు నిర్వహించి కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలి.
- డెల్టా ఆధునికీకరణ పనులు పూర్తి చేయాలి. సాగునీరు, మురుగు పారుదల వ్యవస్థలను మెరుగుపరచాలి.
- వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను అభివృద్ధి చేయాలి.
- వ్యవసాయ కార్మికులు, వత్తిదారులు, ఇతర పేదల సమస్యలను పరిష్కరించాలి.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా పాల్గొన్న అధికారులు

ధాన్యం కొనుగోలుకు కార్యాచరణ ప్రణాళిక

కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి-అమలాపురం

ఖరీఫ్ సీజన్లో రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను కల్పించడంతో పాటుగా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసేందుకు కార్యాచరణ ప్రణాళికల తో సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సంబంధిత అధికారులకు సూచించారు.బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్ నందు జిల్లా ప్రొక్యూర్మెంట్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఖరీఫ్ సీజన్లో ధాన్యం సాగు విస్తీర్ణం దిగుబడులు, ధాన్యం కొనుగోలు ప్రక్రియ ,ముందస్తు కార్యాచరణ ప్రణాళికలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 384 ఆర్‌బికెలల పరిధిలో సుమారుగా 1,58,000 ఎకరాల విస్తీర్ణంలో వరి పంట ఇ-క్రాప్ బుకింగ్ నమోదయిం దన్నారు. ఖరీఫ్ సీజన్లో రైతు పండించిన ధాన్యానికి దళారీల మధ్యవర్తుల ప్రమేయం లేకుండా రైతులకు పారదర్శకంగా మద్దతు ధరను కల్పించాలన్నారు. రైతులు తమ సమస్యలను ఫిర్యాదుల రూపంలో ఉన్నతాధి కారులకు చెప్పేందుకు కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలన్నారు. రైతులకు అవసరమైన గోనే సంచులను ముందస్తుగానే సరఫరా చేయా లన్నారు. రైతులు ధాన్యాన్ని కేంద్రాలకు తరలించే క్రమంలో హమాలీ, రవాణా ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఈ ఖర్చును రైతు పెట్టుకుంటే నేరుగా ఆ రైతు ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. రైతుల నుంచి మిలర్స్ కు ధాన్యం సరఫరా చేసే ప్రక్రియలో తప్పనిసరిగా వాహనాలకు జిపిఎస్ విధానం ఏర్పాటు చేయాలన్నారు. పంట కోత సమయం, వరి నూర్పుళ్లు సమయాల ను అంచనా వేసి వారం రోజులు ముందుగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించా లన్నారు. జిల్లా జెసి ఎస్.నుపూర్ అజయ్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతు పండించిన ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన విధంగా పూర్తి స్థాయిలో మద్దతు ధరను కల్పించా లని ఆదేశించారు. రైతులు నుంచి ధాన్యం కొనుగోలులో అధికారులు గత అనుభవాలను దృష్టిలో ఉంచు కొని సమన్వయంతో సమర్థవంతం గా రైతులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా పారదర్శకంగా కొనుగోలు చేయాలని అధికారుల ను ఆదేశించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలుకు అవసరమయ్యే గోనెసంచులను సేకరించి ఆయా ఆర్‌బికెల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ముందస్తుగా అందించనున్నట్లు తెలిపారు. ఆ మేరకు రూట్ మ్యాప్ సిద్ధం చేసినట్లు తెలిపారు. గ్రామ స్థాయి నుంచి ఆర్‌బికె వరకు, తదుపరి మిల్లింగ్ వెళ్ళే విధానం పై అవగాహన కల్పించి ప్రక్రియను విజయవంతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల మేనేజర్ ఎస్ సుధా సాగర్, జిల్లా పౌర సరఫరాల అధికారి ఎ.పాపారావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎ.బోసు బాబు, జిల్లా సహకార అధికారి రాధాకృష్ణారావు, జిల్లా రవాణా అధికారి అశోక్ ప్రతాప్‌రావు, కార్మిక శాఖ సహాయ కమిషనర్ టి.నాగలక్ష్మి వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ సహాయసంచాలకులుకె.విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ చిన్నవరాజు

గ్రామాభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తం గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నట్టు సర్పంచ్, సర్పంచ్ ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు తెలిపారు. పంచాయతీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిన్నవరాజు మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో పేరాయి చెరువులో ఒఎన్‌జిసి కార్యకలాపాల వల్ల ఆ ప్రాంతం నష్టపోయిందన్నారు. ఈ విషయమై గత జనవరిలో గ్రామస్తులు ఒఎన్‌జిసి వాహనాలను అడ్డుకుని ఆందోళన చేశాం న్నారు. సర్పంచ్‌గా తాను బాధితుల పక్షాన ఒఎన్‌జిసి, స్థానిక అధికారులతో మాట్లాడి అభివృద్ధి పనులకు రూ.23లక్షలు మంజూరుకు ఒప్పందం జరిగిందన్నారు. ఆ ప్రకారం ఈ నిధులు కలెక్టర్ ఆధీనంలో ఉన్నాయన్నారు.ప్రస్తుతం రూ.4.5లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని, రూ.4.3 లక్షలతో తాగునీటి పైప్ లైన్ల నిర్మాణం పూర్తయిందన్నారు. 45 మరుగు దొడ్ల నిర్మాణానికి రూ.13 లక్షల 28 వేలు మంజూరు చేశారని, నిర్మాణం పూర్తయితే నిధులు కాంట్రాక్టర్ బ్యాంకు ఖాతాలో కలెక్టర్ జమ చేస్తారన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి ఏ అవకాశం ఉన్నా గ్రామంలో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్టు సర్పంచ్ చిన్నవరాజు తెలిపారు. సమావేశంలో మునిపల్లి సర్పంచ్ యర్రంశెట్టి రామచంద్రరావు, వైసిపి నేత నడింపల్లి సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



పేదల ఆరోగ్య పరిరక్షణకే 'జెఎఎస్'

ఆలమూరులోఅంగన్‌వాడీలు ఏర్పాటు చేసిన పోషకాల ప్రదర్శన తిలకిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-రామచంద్రపురం

గ్రామీణ ప్రాంతాల్లోని పేదల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పథకమే జగనన్న ఆరోగ్య సురక్ష(జెఎఎస్) అని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకష్ణ అన్నారు. ఆయన తాళ్లపాలెం గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సిఎం జగన్ రూపొందించిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రతి పేదవానికి ఆరోగ్యరక్షగా ఉపయోగపడు తుందని వివరించారు.గ్రామంలోఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు గ్రామ సర్పంచ్, ఉన్నతాధికారులు గ్రామ సచివాలయం, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యం

అమలాపురం రూరల్ ఆరోగ్యవంతమైన సమాజమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం లక్ష్యమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ తెలిపారు. బుధవారం స్థానిక మండల పరిధిలోని పేరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గ్రామ సర్పంచ్ దాసరి అరుణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ ప్రారంభించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన ఫుడ్ స్టాల్స్ మంత్రి సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కుడిపూడి భాగ్యలక్ష్మి, జెడ్‌పిటిసి సభ్యుడు పందిరి శ్రీహరి,వైద్య అధికారులు, ఎ ఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల జగనన్న ఆరోగ్య సురక్ష

ఆలమూరు ప్రభుత్వం నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాల్లో విధుల్లో ఉన్న టీచర్లు, హెల్పర్లు ప్రజారోగ్య రక్షణకు చేస్తున్న సేవలు ఎనలేనివని ఎంపిడిఒ కె.జాన్ లింకన్, ఇఒపిఆర్‌డి రాజ్ కుమార్ అన్నారు. మండల కేంద్రం సచివాలయం-2 పరిధిలోని కాపు కమ్యూనిటీ హాల్ నందు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఆరోగ్య సురక్ష కోసం అంగన్‌వాడీలు ఏర్పాటు చేసిన ఉత్తమ పౌష్టికాహార ప్రదర్శనను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ పథకాల్లో అంగన్‌వాడీల పాత్రను అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎన్.లావణ్య కుమార్ రాజా, ఎఒ రామ్ స్వరూప్, ఎపిఎం ఎం.ధనరాజు, కార్యదర్శి కె.సంజీవరెడ్డి, సూపర్‌వైజర్ నాగలక్ష్మి, వీరలక్ష్మి, అంగన్వాడీలు, తదితరులు పాల్గొన్నారు.

తాళ్ల పాలంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి వేణు

మండపేట మండలంలోని అర్తమూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గొలుగూరి అన్నపూర్ణ భాస్కర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర నాయకులు దూలం వెంకన్నబాబు,. సొసైటీ అధ్యక్షులు కొవ్వూరి నాగిరెడ్డి, మండల అభివృద్ధి అధికారి ఐదం రాజు, తహశీల్దార్ టిఆర్.రాజేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి అనిల్‌కుమార్, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **ఆత్రేయపురం** వసంతవాడ బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష మెగా వైద్య శిబిరం గ్రామ సర్పంచ్ గాదరాజ రామకష్ణంరాజు అధ్యక్షతన జరిగింది. ఈ శిబిరాన్ని జెడ్‌పిటిసిసభ్యుడు బోనం సాయి బాబా, తహశీల్దార్ డివిఎన్.అనిల్ కుమార్. ప్రారంభించారు.జిల్లా ఔట్ సోర్సింగ్ డైరెక్టర్ కప్పల శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** అద్దంకివారిలంక గ్రామ సచివాలయం లో బుధవారం గ్రామ సర్పంచ్ నాతి గవరయ్య అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి సాకా శ్రీనివాస్, కొండేటి వెంకన్న ,గొలకోటి రామకష్ణ, దొరబాబు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నోట్ బుక్స్, స్టేషనరీ పంపిణీ చేస్తున్న ఎస్ఐ తదితరులు

'ఉమెన్ డెవలప్‌మెంట్' ట్రస్ట్ సేవలు ఎనలేనివి

ప్రజాశక్తి-ఆలమూరు

విద్యార్థుల ఉన్నతికి స్థానిక ఉమెన్ డెవలప్మెంట్ ట్రస్ట్ చేస్తున్న సేవలు ఎనలేనివని ఎస్ఐ ఎల్.శ్రీనివాస్ నాయక్, సిడిపిఒ శారద కొనియాడారు. బొబ్బ జయశ్రీ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉమెన్ డెవలప్మెంట్ సంస్థ చైర్మన్, లాయర్ బూసి విద్యా ప్రసన్న ఆధ్వర్యంలో హెచ్ఎం లక్ష్మణరావు అధ్యక్షతన బాలికలకు ప్రత్యేక అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు నడుచుకోవాల్సిన ప్రవర్తన దగ్గర నుంచి పరిపూర్ణ విద్యావేత్తలు ఎలా అవుతారనే అంశాలపై వివరించారు. అనంతరం ట్రస్ట్ సమకూర్చిన నోట్ బుక్స్, స్టేషనరీ వంటివి సుమారు 250 మంది విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వీరలక్ష్మి, ఎపిసిఆర్ రాష్ట్ర కోఆర్డినేటర్ అన్సారి, మహిళ పోలీసులు రత్నం, భార్గవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మహిళతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ వేగుళ్ల

టిడిపి ఆధ్వర్యంలో 'మహాశక్తి'

ప్రజాశక్తి-మండపేట

ఏడిద సీతానగరం గ్రామంలో బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా మహాశక్తి కార్యక్రమం మాజీ ఎంపిటిసి సభ్యులు పెనుమత్స వెంకట వర్మరాజు ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ టిడిపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. అనంతరం ఎంఎల్ఎ శ్రేణులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మహాశక్తి కరపత్రాలు పంపిణీ చేశారు. గ్రామంలోని అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ నల్లమిల్లి వీరెడ్డి, పట్టణ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, టిడిపి నాయకులు పిల్లా తాతాలు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ మోహిత్‌కు ప్రశంసా పత్రం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ర్యాలికి చెందిన ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ మోహిత్‌కృష్ణ ఇంగ్లాండ్‌లో ఎన్‌హెచ్‌ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాల్ట్ ఫ్రెడ్ రాయల్ ఎన్‌హెచ్‌ఎస్ ఆస్పత్రిలో చేసిన వైద్య సేవలకు గాను ప్రశంసా పత్రాన్ని స్థానిక హాస్పటల్లో అందుకున్నారు. ఈ విషయాన్ని ఆయన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంగ్లాండ్ మరియు ఇండియాలో ఫిజియోథెరపీ సేవలను అందించడానికి ఇంగ్లాండ్ హెచ్‌సిపిసి మరియు ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజియోథెరపీల నుంచి సభ్యత్వం పొందడం ఒక తెలుగువానిగా గర్వంగా ఉందన్నారు. త్వరలోనే అధునాతన ఫిజియోథెరపీ వైద్య సేవలను మన రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలలో అందచేయడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు మోహిత్ తెలిపారు.



క్రీడాకారులను అభినందిస్తున్న బిసి సంఘం నాయకులు

బంగారు పతకం విజేతలకు సత్కారం

ప్రజాశక్తి-మండపేట

దేశం తరపున దక్షిణాఫ్రికాలో జరిగిన ప్రపంచ టెన్నికాయిట్ పోటీల్లో స్వర్ణపతకం సాధించిన మండపేట క్రీడాకారులు వినయ్, రామారావులను జాతీయ బిసి సంఘం బుధవారం ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. తొలుత పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బిసి సంఘం నాయుకులు వి. శ్రీనివాసు, పెంకే గంగాధర్, మలువలస గణపతి రావు, కోన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి హైజంప్ పోటీలకు లక్ష్మీప్రియ ఎంపిక

ప్రజాశక్తి-రామచంద్రపురం



పోటీలకు ఎంపికైన లక్ష్మీప్రియ

రాష్ట్రస్థాయి హై జంప్ పోటీలకు కె.గంగవరం మండలం కుందూరు పాఠశాల విద్యార్థిని గుబ్బల కుందన్ లక్ష్మి ప్రియ ఎంపికైనట్లు ఉపాధ్యాయులు తెలిపారు. కాకినాడలో జరిగిన అండర్-14 విభాగంలో జరిగిన హై జంప్ పోటీల్లో ఆమె ప్రథమ స్థానంలో నిలిచిందని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. విద్యార్థినిని ఎంపిపి పంపన నాగమణి, గ్రామ సర్పంచ్ పంపన సత్యానందం, ప్రధానోపాధ్యాయులు చింతలపూడి ఆదినారాయణమూర్తి, వ్యాయామ ఉపాధ్యాయులు ఏ. వీర వెంకట సత్యనారాయణ, గ్రామ పెద్దలు పంపన సుబ్బారావు తదితరులు లక్ష్మీ ప్రియ ను అభినందించారు.

ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీకి చర్యలు

ప్రజాశక్తి-అమలాపురం

ఫొటో ఓ టరు గుర్తింపు కార్డులు గతంలో మీ సేవ కేంద్రాలలో జారీ చేసే వారని ప్రస్తుతం ఎన్నికల కమిషన్ నిబం ధనల మేరకు ఈ ప్రక్రియను ఇండియన్ పోస్టల్ కార్యాలయాలకు అప్పగించి ఇంటింటకీ కార్డులు పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టిందని జరిగిందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సంక్షిప్త ఓటర్ల జాబితా సవరణ లో పురోగతి పై జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 16వ తేదీ నుంచి నవంబర్ 10వ తేదీ వరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు ఫస్ట్ లెవెల్ చెకింగ్ ము మ్మిడివరం ఎయిమ్స్ కళాశాల నందు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సిపి కెమెరాలు నిఘాలో 12 మంది బెల్ కంపెనీ ఇంజినీర్లుతో నిర్వహిస్తారని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాకు 6,000 బ్యాలెట్ యూనిట్లు 4,570 కంట్రోల్ యూనిట్లు 5,020 వివి ప్యాడ్స్ కేటాయించారన్నారు. ఈ మూడింటిని పనితీరును పరిశీలించి ఎన్నికలకు సిద్ధం చేస్తారన్నారు. గతంలో మీ సేవ కేంద్రాలలో కనీస చార్జి తో ఎపిక్ కార్డులు జారీ చేసేవారని ప్రస్తుతం ఎన్నికల సంఘం నిబంధనల మేరకు స్థానిక పోస్టల్ కార్యాలయాల ద్వారా ఓటర్లకు ఇంటింటికి ఉచితంగా అందించడం జరుగుతోందన్నారు. జిల్లాలో కొత్త ఓటరుగా నమోదుకు చేర్పులు మార్పులు కొరకు సుమారు 45,800 వరకు దరఖాస్తులు ఉన్నాయని వీటిలో 29 వేల మందికి పోస్టల్ ద్వారా ఎపిక్ కార్డులు ఇప్పటి వరకు ఇంటింటికీ సరఫరా చేయబడ్డాయన్నారు. ఈనెల 27న ముసాయిదా ఓటరు జాబితా ముద్రించి రాజకీయ పార్టీలకు అందిస్తామన్నారు. దీనిపై రాజకీయ పార్టీలు పరిశీలన చేసి క్లెయిమ్‌లు అభ్యంతరాలు ఉన్నట్లయితే డిసెంబర్ 9వ తేదీ వరకు సమర్పించవచ్చునని సూచించారు. రానున్న 2024 జనవరి ఒకటో తేదీ నాటికి 18 సంవత్సరాల వయసు నిండిన వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఓటర్ జాబితాలో ఓట్లు తొలగింపునకు తప్పనిసరిగా నోటీసు లు జారీ చేస్తూ తొలగించడం జరు గుతుందన్నారు.. ఈ సందర్భం గా రాజకీయ పార్టీలకున్న సందేహాలను ఆయన నివత్తి చేశారు. ఈ కార్యక్ర మంలో డిఆర్ఒ సిహెచ్.సత్తిబాబు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున ఒంటెద్దు బాబి, వడ్డీ నాగేశ్వరరావు, టిడిపి తరపున అల్లాడి స్వామి నాయుడు, బిజెపి తరపున డి.రాజేష్, వైసిపి తరపున షేక్ అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు..

పాత్రికేయుని కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-రామచంద్రపురం

కాజులూరు మండలం నామానివానిపాలెం గ్రామానికి చెందిన విలేకరి మాత గౌతమ్ రాజు (48) సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని రాష్ట్ర మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ బుధవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్, వైసిపి కార్యకర్తలు ఉన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

ప్రజాశక్తి-ఆలమూరు

చొప్పెల్ల పంచాయతీ పరిధిలో బుధవారం నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను ఆ గ్రామ సర్పంచ్ దంగేటి చంద్రకళ తో కలిసి పంచాయతీ కార్యదర్శి ఎం.శ్యామసుందరం పరిశీలించారు. కార్యదర్శి మాట్లాడుతూ ఇళ్లల్లో శుభ్రం చేసుకున్న తుక్కును డ్రైన్లలో పోస్తున్నారని అది మాదృష్టికి వచ్చిందన్నారు. దీనిపై వాలంటీర్లతో నిరంతరం నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా తుక్కుపోస్తున్నట్లు నిర్ధారణ అయితే వారిపై చర్యలు తప్పవన్నారు. గ్రామంలో తిరుగుతున్న తుక్కుబండిలోనే తడి పొడి చెత్తను వేయాలని కోరారు. డ్రైన్లు అనేవి కేవలం ఇళ్లల్లో వాడకం నీరు బయటకు పోవడానికి ఏర్పాటు చేసినవన్నారు. ప్రతి ఒక్కరు తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

నేరాలు ఘోరాలు

డాబాపై నుంచి జారిపడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

డాబా పై నుంచి జారిపడి వ్యక్తి మృతి చెందిన ఘటన కపిలేశ్వరపురం మండలంలోని వెదురుమూడి గ్రామంలో జరిగింది. అంగర పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గుత్తుల దుర్గాప్రసాద్ (38) మంగళవారం అర్ధరాత్రి నిద్రమత్తులో పిట్టగోడను గుద్దుకుని కింద పడిపోయాడు. అతని భార్య పద్మ ఫిర్యాదు మేరకు అంగర హెడ్‌కానిస్టేబుల్ విశ్వేశ్వరరావు బుధవారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

దాడి కేసులో ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని చిలకపాడులో గత నెల 19న జరిగిన దాడి సంఘటనలో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ రామారావు తెలిపారు. పాత కక్షల నేపథ్యంలో చిలకపాడు గ్రామానికి చెందిన దర్శిపూడి మంగరాజుపై కలిపే ప్రసాద్ తన కుమారుడు కలిపే పవన్ రాజు కలిసి గత నెల 19వ తేదీ రాత్రి ఇనుప రాడ్‌తో దాడి చేశారు. ఈ దాడిలో బాధితుడి రెండు కాళ్లు విరిగిపోయాయి. ఈ సంఘటనపై బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి, దాడికి కారకులైన ఇద్దరిని మంగళవారం అరెస్టు చేసి తణుకు కోర్టులో ప్రవేశపెట్టగా వారికి రిమాండ్ విధించినట్లు ఎస్ఐ రామారావు తెలిపారు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి - పెరవలి

పెరవలి-కాపవరం గ్రామాల పరిధిలో రెండు ప్రాంతాల్లో నిర్వహిస్తున్న పేకాట శిబిరాలపై పోలీసులు దాడులు చేశారు. ఈ దాడుల్లో 15 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి నుంచి రూ.22,290 నగదును స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ ఎం.సూర్యభగవాన్ తెలిపారు. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసినట్టు చెప్పారు.

40 కాసుల బంగారం పోయిందని ఫిర్యాదు

ప్రజాశక్తి - సీతానగరం

40 కాసులు బంగారం కలిగిన ఒక బ్యాగ్ ఆటోలో ప్రయాణిస్తుండగా పడిపోయిన సంఘటన బుధవారం సీతానగరంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. సీతానగరం గ్రామానికి చెందిన అడబాల అనసూయ తిరుపతి వెళ్లే క్రమంలో తన ఇంటిలో ఉన్న 40 కాసుల బంగారాన్ని ఒక బ్యాగులో పెట్టుకుని ఆటోలో రాజమహేంద్రవరం బయలుదేరారు. అయితే సీతానగరం నుంచి రఘుదేవపురం వెళ్లేసరికి బంగారం పెట్టిన బ్యాగు కన్పించలేదు. దీంతో ఆమె సీతానగరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. తిరుపతి వెళ్లేందుకు ఆ బంగారాన్ని రాజమహేంద్రవరంలో ఉన్న బంధువుల ఇంటిలో భద్రపరిచి అనుసంధంగా తిరుపతి వెళ్లేందుకు బంగారాన్ని తీసుకెళ్తున్నట్లు ఆమె పోలీసులకు వివరించారు. బంగారం విలువ సుమారు రూ.20 లక్షల వరకూ ఉంటుందని అంచనా.

రోడ్డు ప్రమాదం ఇద్దరు దుర్మరణం

ప్రజాశక్తి-చిట్రగుంట

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం చెందారు. ఈసంఘటన నెల్లూరు జిల్లా బోగోలు మండలం, కడనూతల జాతీయ రహదారిపై బుధవారం చోటుచేసుకుంది. ఎస్ఐ శేఖం బాబు సమాచారం మేరకు.. మతుకు సుబ్బారావు(65) నిడమర్రు గ్రామం, వెస్ట్ గోదావరి జిల్లా, రామానాయుడు(65) వేమూలూరు గ్రామం, కొవ్వూరు మండలం, తూర్పు గోదావరి జిల్లాకు చెందిన వారు. వారి గ్రామం నుంచి తిరుమలకు నడుచుకుంటూ బయల్దేరారు. బుధవారం మధ్యాహ్నం నెల్లూరు జిల్లా బోగోలు మండలం, కడనూతల చెరువు కట్ట వద్ద రోడ్డు పక్కన కూర్చుని సేద తీరుతున్నారు. చెన్నయ్ నుంచి ఒంగోలు వైపు వెళుతున్న లారీ అతివేగంగా పక్కనే ఆగి ఉన్న లారీని గుద్దింది. అక్కడ కూర్చున్న వారిద్దరిపై నుంచి లారీ ఎక్కడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మతదేహాలను కావలి ఏరియా ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రారంభిస్తున్న మంత్రి విశ్వరూప్, ఎంపీ అనూరాధ

ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి ఒక మెడికల్ కళాశాల

ప్రజాశక్తి-అమలాపురం

ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి 2026-27 ఏడాది నాటికి ఒక మెడికల్ కాలేజీ అందుబాటులోకి రానున్నదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు. అమలాపురం మండలంలో సుమారు రూ.మూడు కోట్ల 90 లక్షలతో కార్పొరేటర్ దీటుగా నిర్మించిన సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి విశ్వరూప్, ఎంపీ చింతా అనూరాధ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ మండలంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణం మూలంగా తీర ప్రాంత గ్రామ ప్రజలకు ఆరోగ్యపరంగా ఎంతో మేలు చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో స్థానిక అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బెండమూర్లంకలో ఆర్‌బికె ప్రారంభం

అల్లవరం మండల పరిధిలోని బెండమూర్లంక గ్రామంలో సుమారు రూ.24 లక్షలతో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని మంత్రి పినిపే విశ్వరూప్, కాసన మండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్, ఎంపీపీ చైర్ పర్సన్ దోలమణి రుద్ర, కె.బాపూజీ, ఎంపీపీ యిళ్ల శేషగిరా వు, జెడ్‌పిటిసి సభ్యురాలు కె.గౌతమి తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

భూమి పూజ చేస్తున్న ఎంఎల్ఎ అశోక్, ఆర్ఎఓ మునిస్వామి

అభివృద్ధి పనులకు భూమి పూజ

ప్రజాశక్తి - యానాం

యానాం పరిధిలోని పిడుబ్బాడి నిధులతో చేపట్టబోయే పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్‌భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కనకాలపేటలో వాటర్ స్టోరేజ్ సంపునకు, గోపాల్‌నగర్ అంబేద్కర్ విజ్ఞాన్ భవన్‌లో టాయిలెట్స్ నిర్మాణానికి, అంబేద్కర్ విగ్రహానికి మెట్ల నిర్మాణానికి, గోపాల్‌నగర్ వాటర్ ప్లాంట్ అభివృద్ధి పనులకు, కమరాజ్ నగర్‌లో సిసిరోడ్లకు, మెట్టకూరులో వాటర్ వర్క్స్ పనులకు, రత్న హరిశ్చంద్ర కాలనీలో సిసి రోడ్డు నిర్మాణానికి, ఎంఙితిహెచ్ స్కూల్‌లో అదనపు తరగతి గదుల నిర్మాణానికి, ఎస్‌టిపిపి జూనియర్ కాలేజీలో ల్యాబులు, ఇతర నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేశారు. బ్రిడల్ లాక్ నుంచి శివం బార్ వరకు వాక్ వే నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఓ మునిస్వామి, పిడుబ్బాడి ఇఇ వీరసెల్వం, ఎఇ కళ్ల నాగరాజు, సిఐ షణ్ముగం, ట్రాఫిక్ ఎస్ఐ పుష్పం వీరభద్రస్వామి, నాయకులు పాల్గొన్నారు.

యానాంలో అన్నదానం

ప్రజాశక్తి - యానాం

యానాం పిల్లారాయ స్వామి వినాయక చవితి బ్రహ్మోత్సవాలు ముగింపు సందర్భంగా ఆలయం వద్ద బుధవారం అన్నదానం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్‌అశోక్ పాల్గొన్నారు. స్వయంగా భక్తులకు వడ్డించారు. కార్యక్రమంలో స్థానికులతో పాటూ చుట్టుపక్క గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

విద్యుత్ భారాలపై సిపిఐ ఇంటింటా ప్రచారం

రాజమహేంద్రవరం : రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ భారాలపై సిపిఐ ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని 29, 30 వార్డుల్లో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. సిపిఐ నాయకులు వి.కొండలరావు, కుండ్రపు రాంబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వం పెంచిన విద్యుత్ ధరలకు సంబంధించిన వివరాలతో కూడిన కరపత్రాలను ప్రజలకు అందించారు. వారు మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలు ప్రతినెల క్రమక్రమంగా పెరగడంతో ప్రజలు ఇబ్బందులకు పడుతున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రజలపై భారాలు వేస్తూ దోపిడీకి పాల్పడు తున్నాయన్నారు. రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు సప్ప రమణ, యడ్ల లక్ష్మి, సేపని రమణమ్మ, పి.దేముడు, వెంకటరావు పాల్గొన్నారు.

కృష్ణమూర్తికి డాక్టరేట్

కాకినాడ : కాకినాడ శ్రీరామ్ నగర్ ప్రభుత్వ పాఠశాల ఎవిఎస్ స్కూల్ ఉపాధ్యాయుడు ఎవిఎస్ఎస్.కృష్ణమూర్తికి జెఎన్‌టియు డాక్టరేట్ ప్రదానం చేసింది. రసాయన శాస్త్రంలో 'ప్రవర్తన స్టెబిలైట్' అనే అంశంపై దక్షిణామూర్తి ఆధ్వర్యంలో సమర్పించిన పరిశోధనా వ్యాసానికి ఈ డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా సహచర ఉపాధ్యాయులు నేతల సూరరాజు, ఎస్.జి.రామకృష్ణ, అర్జునరావు, సూర్యకుమారి, మౌని, సూర్యనారాయణ అనురాధ, బి.పద్మావతి, పి.పద్మావతి, అప్పారావు పిఎంపి సభ్యులు తాతారావు, కాజా మొహిద్దీన్, బుడితి విజయలక్ష్మి రమణ నాగబాబు, చందు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

పెద్దాపురంలో అవగాహనా ర్యాలీ దృశ్యం

కాకినాడలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న సిడిపిఒ లక్ష్మి

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక శ్రీ వీర్రాజు హైస్కూల్లో బుధవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం కె.వి.లక్ష్మీనారాయణ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సిహెచ్.వెంకటలక్ష్మి మాట్లాడుతూ బాలికలు పోషకాహారం తీసుకోవాలన్నారు. విద్యా హక్కు చట్టం, బాల్య వివాహాల వల్ల నష్టాలు, లింగ వివక్షత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు పద్మ, స్నేహ, జ్యోతి, తులసి, గౌరి, దుర్గాదేవి, మాధవి, అమ్మాజీ, మంగ, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

బాలికల హక్కులే వారి భవితకు చుక్కాని

కాకినాడ అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఉమెన్ ఎంపవర్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కాకినాడలోని మహర్షి బులుసు సాంబమూర్తి జిల్లా పరిషత్ ఓరియంటల్ ఉన్నత పాఠశాలలో బుధవారం బాలికలపై లైంగిక దాడులు, అఘాయిత్యాల నియంత్రణపై అవగాహన సదస్సు జరిగింది. ఉమెన్ ఎంపవర్మెంట్ ట్రస్ట్ చైర్ పర్సన్ సత్య మల్లిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపిఒ వై.లక్ష్మి హాజరై మాట్లాడారు. కౌమార దశలో బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.రామలక్ష్మి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

దళిత గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఈశ్వరరావు బృందం

సిపిఎం దళిత సదస్సుకు తరలి రావాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

సిపిఎం ఆధ్వర్యంలో దళిత సమస్యల పరిష్కారానికి ప్రత్యామ్నాయ విధానాలు అనే అంశంపై ఈ నెల 15న కాకినాడ సూర్య కళా మందిరంలో నిర్వహించే రాష్ట్ర దళిత సదస్సుకు తరలిరావాలని ఆ పార్టీ మండల కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు కోరారు. ఇప్పటికే మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో దళిత ప్రాంతాలను సందర్శించి కరపత్రాలు పంచామన్నారు.. కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు మూడు బృందాలుగా ఏర్పడి ప్రచారం చేశామని అన్నారు. ఈ ప్రచారంలో దుప్పి అద్దప్పదీపుడు, ఎం.తణుకురాజు, ఎస్.త్రిమూర్తులు, వి.శ్రీనివాస్, పి.గోపాలకృష్ణ, వడ్డి ఏడుకొండలు, ఎస్. సత్యనారాయణ, బీర శ్రీనివాస్, తాడి నాగేశ్వరరావు, ఎం.శ్రీనివాస్, ఎం.సత్యనారాయణ ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత

ప్రజాశక్తి - తాళ్లపూడి

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వరిష్కరించేందుకే జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు హోంమంత్రి డాక్టర్ తానేటి వనిత అన్నారు. మండలంలోని బల్లిపాడు కాకర్ల రామయ్య కళ్యాణ మండపంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో హోం మంత్రి తానేటి వనిత, జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పాల్గొన్నారు. పలువురు నుంచి వినతిపత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలతోపాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వారి అవగాహన పరిష్కరించడం కోసమే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజల కంటే పార్టీ నాయకులే ఎదుట తమ సమస్యలను అర్జీల రూపంలో మంత్రికి అంద జేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రమణ, తహశీల్దార్ టి.రాధిక, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రధాన కూడళ్లలో సోలార్ లైట్ల ఏర్పాటు

ప్రజాశక్తి - కరప

కరపలోని ప్రధాన కూడళ్లలో సోలార్ లైట్లు ఏర్పాటు చేయనున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నెట్ క్యాప్ డైరెక్టర్ సాదే విజయలక్ష్మి తెలిపారు. బుధవారం కరపలో వివిధ చోట్ల 9 లైట్లు ఏర్పాట్లకు పాయింట్లు గుర్తించామన్నారు. నెట్‌క్యాప్ కాకినాడ డిస్ట్రిక్ట్ మేనేజర్ జి.సత్యనారాయణ, డైరెక్టర్ సాదే విజయలక్ష్మి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ సిఎం ఆదేశాలతో రాష్ట్రంలో విద్యుత్‌ను అభివృద్ధి చేయాలన్నారు. వీటిలో హైడల్ పవర్, విండ్ పవర్, సోలార్ పవర్, ఇలా ఆంధ్రప్రదేశ్ ప్రకృతి ఇంధన వనరుల సంస్థ చేపట్టిందన్నారు. గృహాలకు 40 శాతం రాయితీ కల్పిస్తున్నారు. రైతులు తమ తోట పంటలను కోతులు బెడద నుంచి రక్షించుకునేందుకు సోలార్ ఫెన్సింగ్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రైతులకు సోలార్ పంపు సెట్లకు విద్యుత్ సదుపాయం కల్పిస్తున్నారు. ఉద్యోగులకు సోలార్ ఛార్జింగ్ స్టైలను ఫైనాన్స్‌పై సంస్థ అందిస్తుందన్నారు. వీటిని కాకినాడ రూరల్ ఎంఎల్ఎ కురసాల కన్నబాబు ఆధ్వర్యంలో ప్రారంభిస్తామన్నారు.

సాదే విజయలక్ష్మికి మొక్క అందజేస్తున్న నెట్‌క్యాప్‌కాకినాడడిస్ట్రిక్ట్‌మేనేజర్

బిబి.లంకలో గడప..గడపకూ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఎ జగ్గిరెడ్డి

ప్రజా సంక్షేమమే వైసిపి ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి-ఆలమూరు

ప్రజా సంక్షేమమే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. బడుగువానిలంకలో ఆయన ఆధ్వర్యంలో సర్పంచ్ దూలం వెంకటలక్ష్మి సత్తిబాబు అధ్యక్షతన గడప.. గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిర్ల మాట్లాడుతూ ఈ నాలుగున్నరేళ్ల కాలంలో మొత్తం ఈ ఒక్క గ్రామంలో వివిధ సంక్షేమ పథకాల రూపంలో రూ.12, 91,51,758 లబ్ధి చేకూర్చామన్నారు. ఇంకా అర్హులైన పేదలకు లబ్ధిదారులుగా సంక్షేమ పథకాలను అందజేస్తామన్నారు. సిఎం జగన్ ప్రమాణస్వీకారం చేసిన నాటి నుండి పార్టీ, కులం, మతం, ప్రాంతం, వర్గం వంటివి చూడకుండా అర్హతే ప్రామాణికంగా అందరికి అందించారని సంక్షేమ పథకాలు అందజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్, ఎంపిపి చైర్మన్ వై.నాగేశ్వరరావు, నేతలు తోరాటి రాంబాబు, కటారి గంగరాజు, ఉప సర్పంచ్ పినమాల జ్యోతి తాతాజీ, కార్యదర్శి సుప్రియ, డిటి జానకిరామయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలికలకు హక్కులపై అవగాహన

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

జనుపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ బి.అనంతలక్ష్మి మాట్లాడుతూ విద్య యొక్క ప్రాముఖ్యత, బాలికా విద్య ప్రాముఖ్యత, సమాజంలో బాలికల పాత్ర, మహిళల పాత్ర,పోషణ, రక్తహీనత, బాల్యవివాహాల నిర్మూలన వంటి విషయాలపై అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యాప్తికి పలు సంస్కరణలను అందు బాటులోకి తెచ్చిందని, ఆయా అవకాశాలను సద్వినియోగపరుచుకుని బాలికలు ప్రగతి పథంలో పయనించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో స్థానిక పాఠశాల సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది, ఎంఎస్ కె.సత్యవాణి, ఎఎన్ఎం .సత్యశ్రీ, దీపికా, సిహెచ్ వి.సుజాత, ఆశ వర్కర్లు, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జనుపల్లి లో విద్యార్థినులతో మాట్లాడుతున్న బి.అనంతలక్ష్మి

అవగాహన కల్పిస్తున్న ఎంపిహెచ్ ఇఒ బిషప్

పడమర ఖండ్రికలో ఉపాధి పనులపై చర్చిస్తున్న జెఇ సుబ్రహ్మణ్యం

వివాహ వయసుపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం మండలంలోని మాచర జెడ్‌పి ఉన్నత పాఠశాల ప్లస్ లో బుధవారం వివాహ వయసుపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహిం చారు . పాఠశాల హెచ్‌ఎం రమాదేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పిహెచ్‌సి ఎంపిహెచ్ఇఒ బిషప్ మాట్లా డుతూ బాల్య వివాహాలు చేయడం వల్ల బాలికలు మాత్రమే కాక విద్యార్థుల్ని వివాహ వయస్సు పై అవగాహన కలిగి ఉండాలన్నారు. పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులకు వివాహ వయసు, లింగ నిర్ధారణపై అవగాహన కల్పిం చి, ప్రయోజనాలను వివరిం చారు. అలాగే లింగ నిర్ధా రణ పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండి పౌష్టికాహారం తీసుకోవలసిన ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో పి.హెచ్‌సి సిబ్బంది హెచ్ఇఒ బిషప్, ఎంఎ హెచ్‌సి కామేశ్వరరావు, సిహెచ్‌ఒ శ్రావణి, ఎఎన్ఎం గాయత్రిదేవి, ఉపాధ్యాయ సిబ్బంది వెంకట్, విశ్వనాథ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల ప్రణాళిక వెల్లడి

ప్రజాశక్తి కపిలేశ్వరపురం

పడమర ఖండ్రిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉపాధి హామీ గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ తిరునాతి ఆదిలక్ష్మి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఉపాధి గ్రామ సభలో ఎన్ఆర్‌జిఇఎస్ జెఇ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామంలో చేపట్టవలసిన ఉపాధి పనుల ప్రణాళిక నివేదికను గ్రామ సభలో వివరించారు. గ్రామంలో పనులు చేపట్టుటకు చర్చలు జరిపారు. గ్రామ పరిధిలో చేపట్టబోయే పంట కాలువ పూడికతీత, చెరువు లు, మట్టి రోడ్ల నిర్మాణం వంటి లక సంబంధించి 66 పను లను గుర్తించినట్లు ఫీల్డ్ అసిస్టెంట్ నేల వీర వేణి తెలిపారు. గుర్తించిన పనుల వివరాలను ఉన్నతాధికారులకు నివేదిం చనున్నట్లు జెఇ సుబ్రహ్మణ్యం తెలిపారు. సమావేశంలో నేల సూర్య ప్రకాశరావు, ఫీల్డ్ అసిస్టెంట్ ఎస్ .సునీత వీరవేణి, ఉపాధిమేట్లు, రైతులు, పాల్గొన్నారు.

పంట కాలువలో వ్యర్థాల తొలగింపు

ప్రజాశక్తి-రామచంద్రపురం

పంట కాలువల్లో వ్యర్థాలు రోజురోజుకూ పేరుకుపోవడంతో పంటచేలకు సాగునీరు అందక రైతులు పలు ఇ బ్బందులు గురవుతున్నారు. ముఖ్యంగా కె.గంగవరం మండలంలోని శివల కాలువ కుదుపూరు వెళ్లే కాలువలో వ్యర్థాలు పేరుకుపోయాయి. వీటిని నీటిపారుదల శాఖ అధికారులు, ప్రొక్లెయిన్ సహాయంతో తొలగింపు ప్రక్రియ చేపట్టినప్పటికీ పరిస్థితి ఏర్పడింది. కుదుపూరు వెళ్లే కాలువలో మందుబాబులు తాగేసి పడేసిన ప్రాంఛీ సీసాలు దొరకటం గమనార్హం. రాత్రి సమయంలో కాలువల గట్ల పైన మందుబాబులు మద్యం తాగి ఆ సీసాలన్నీ కాలువలో పడేశారు. దీంతో వంటకాలువ ప్రవాహం పోవడంతో ఎక్కడ నీరు అక్కడే నిలిచిపోయి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో పంట కాలువల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి సాగునీరు అందించాలని రైతులు కోరుతున్నారు. దీంతో ప్రజాశక్తిలో కథనం ప్రచురితమవడంతో స్పందించిన ఇరిగేషన్ అధికారులు యంత్రాల సాయంతో రెండు రోజులపాటు వ్యర్థాలను తొలగించారు. దీంతో ఈ కాలువల్లో నీరు సక్రమంగా అందడంతో రైతుల సమస్య పరిష్కారమైంది. మందుబాబులు తాగిన మద్యం సీసాలు కాలువలో వేయకుండా రైతులు గమనించాలని ఇరిగేషన్ అధికారి సుజాత విజ్ఞప్తి చేశారు. కాలువల్లో వ్యర్థాలను తొలగించినందుకు సమస్యను అధికారుల దృష్టికి తీసుకు వెళ్లిన ప్రజాశక్తి దినపత్రికకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.



ప్రొక్లెయిన్‌తో వ్యర్థాలను తొలగిస్తున్న దృశ్యం

తాగునీటి పైప్‌లైన్ విస్తరణకు శంకుస్థాపన

ప్రజాశక్తి-ఐ.పోలవరం

తిళ్ళకుప్పలోని జగనన్న హౌసింగ్ కాలనీకి రూ.18.90 లక్షల జల జీవన్ మిషన్ నిధులతో మంచినీటి వాటర్ పైపులైన్ విస్తరణ పనులకు సర్పంచ్ కడియం తమ్మయ్య ఆధ్వర్యంలో ఎంపిపి మోర్త రాణి మిరియం జ్యోతి సమక్షంలో జెడ్‌పిటిసి సభ్యులు ముదునూరి సతీష్ బుధవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైసిపి మండల పార్టీ అధ్యక్షులు పిన్నమరాజు వెంకటపతిరాజు, జిల్లా జనరల్ సెక్రటరీ మోకా రవి, వైస్ ఎంపిపి పిన్నమరాజు సత్యనారాయణ రాజు, తిళ్లకుప్ప, కేశనకుర్రు సొసైటీ అధ్యక్షులు ఉండ్ర వెంకటేశ్వరరావు, ఇందుకూరి రంగరాజు, ఉండ్ర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న జెడ్‌పిటిసి సభ్యులు సతీష్

In The Court Of The Principal Junior Civil Judge :: Kakinada
O.S.No. 1156/2021
Between:
State Bank of India Retail Assets, Small & Medium Enterprises Center, Kakinada, Rep. by its Authorized Signatory Chilukoti Venkata Sivanaga Kumar. ...Plaintiff
AND
Talari Ashokbabu ...Defendant
TO:
Talari Ashokbabu, S/o. Raju, Hindu, Aged 29 Years, Business, D.No. 14-1-28/6, Vallabhai Street, Ramakrishna Rao Peta, Kakinada.
పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది.30-10-2023వ తేదీని వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరుకాని యెడల మీకు వ్యతిరేకంగా ఏకపక్షముగా తీర్పు ఇవ్వబడును. దీని వలన పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
కె.వి.ఎస్.వి.లక్ష్మణరావు (వేణు)
అడ్వకేట్, కాకినాడ.
సెల్: 98662 11196

In The Court Of The 5th Additional Junior Civil Judge :: Kakinada
O.S.No. 281/2023
Between:
Malireddy Bhuchakram ...Plaintiff
AND
Mudugu Ananda Rao ...Defendant
TO: Defendant:
Mudugu Ananda Rao, S/o. Narayana Murthy, Business, Aged 43 Yrs, D.No. 4-19, Kotha Manjeru, Kajuluru Mandal, Kakinada District.
పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది.03-11-2023వ తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరుకాని యెడల మీయొక్క ఆక్షేపణలు లేనట్లుగా భావించబడును. దీని వలన పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
జి.వీరేశ్వర్ దేశి
అడ్వకేట్, అశోక్ నగర్, కాకినాడ.
సెల్: 94402 62977

In The Court Of The VIth Addl. District Judge :: Kakinada
G.O.P.No. 62/2023
(In The Matter of Sale of Minor's Property by Guardian)
Between:
Pragada Naga Mani ...Petitioner
AND
Nill ...Respondent
పై నెంబరు పిటీషనులో పిటీషనరు గారు యొక్క మైనరు కుమారుడు అయిన ప్రగడ పూజ, వయస్సు 16 సం॥లు మరియు మైనరు కుమారుడు అయిన ప్రగడ సంయుక్త, వయస్సు 14 సం॥లు గార్ల చదువు ఇతర ఖర్చుల నిమిత్తం ఈ దిగువ షెడ్యూలు దాఖలా 1/3వంతు ఆస్తిని అమ్ముటకు పర్మిషను ఇవ్వవలసినదిగా కోరుచూ పై కోర్టు వారి ఎదుట పిటీషను దాఖలు చేసినారు. కావున ఎవరికైనా ఎట్టి అభ్యంతరములు ఉన్న ఎడల ది.01-11-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకోవలెను.
Schedule: East Godavari District, Kakinada Rural Mandal, Sarpavaram Sub Registry, Vakalapudi Gram Panchayat, Vakalapudi Village, S.No. 138/4, 186/1B an extent of Ac.20-85 cents of land got divided into house sites vide L.P.No. 5/1985 in the name of Vinayaka Nagar, Plot No. 200, as per endorsement of Tahsildar, Kakinada Rural Mandal, S.No. 186/1B1, Plot No. 200 Part-1 an extent of 210 Square Yards, Part-2 an extent of 68 Square Yards in total an extent of 278 Square Yards Part-1 an extent of 210 Square Yards Norhern side an extent of 102.66 Square Yards or 85.83 Square Yards of vacant site bounded by:
East: 22.0 feet or 6.70 Mts Site in this plot part-2 of Kola Siva Kamakshi. *West:* 22.0 feet or 6.70 Mts 30 feet width Road. *North:* 42.0 feet or 12.80 Mts 30 feet width Road. *South:* 42.0 feet or 12.80 Mts Site in this Plot Part-1 of Putta Sireesha.
Within the above boundaries, an extent of 102.66 Square Yards or 85.83 Square Meters of Vacant Site with all easementary rights etc.
కె.వి.ఎస్.వి.లక్ష్మణరావు (వేణు)
అడ్వకేట్, కాకినాడ.
సెల్: 98662 11196

సవరణ
ది. 11-10-2023వ తేదీన గ్రంధి అప్పారావు తరపున దస్తావేజు పోయిన విషయమై ప్రచురించబడిన ప్రకటనలో ది. 27-05-1982 తేదీ గల క్రయ దస్తావేజు పోయినది అని తెలియపరచడమైనది. సదరు **27-05-1982 తేదీ గల క్రయ దస్తావేజు దాక్యుమెంటు రిజిస్ట్రేషన్ నెం. 3616/1982** పోయినదిగా సవరించి చదువుకొనగలరు.
చల్లా దుర్గాప్రసాదరావు (నోటరీ)
చల్లా చంద్రశేఖర్
అడ్వకేట్స్, ఇన్నీసుపేట
రాజమండ్రి రాజమండ్రి-533101
ది.11-10-2023

పాస్‌పోర్టు పోయినది
కాకినాడ జిల్లా, శంఖవరం మండలం, నెల్లిపూడి గ్రామ కాపురస్తురాలు పల్లేటి మేరీకుమారి, భర్త: రాజు అను నా యొక్క పాస్‌పోర్టు నెంబర్ N4650478 ది. 22-09-2023వ తేదీన నెల్లిపూడి గ్రామం నుండి అన్నవరం ఆటోలో ప్రయాణిస్తుండగా మార్గ మధ్యంలో నా యొక్క పాస్‌పోర్టు పోయినది. కావున ఎవరికైనా దొరికినచో నాకు తెలియపరచగలరు.
పల్లేటి మేరీకుమారి
భర్త: రాజు, నెల్లిపూడి గ్రామం
శంఖవరం మండలం, కాకినాడ జిల్లా
సెల్: 8179128557